# కోటయకొండకు

చివరాత్రి దెగ్గిర కొచ్చింది. వాత్రీపెకారం పత్తిపూడి ఆసావుఁల పెబ పెల పెలల్మీద తయారై పోతుండది.

మండిగానికి బొంగులుబాతే ఒడ్రంగయ్యలేనా, సిలలు దిగేసే కమ్మరేనా, కొసలు బిగిచ్చే కుమ్మరోరేనా, రంగు కాగితా లంటించే ఆరీరేనా! ఈ రందర్నీ వుసిగొలుపుతా పైపెత్తందారీ సేసే సౌదరయ్యలూ, ఆరేంది యీరేంది, కాత్తెకొరవైనా, పత్తిపూడి మొత్తంజనం పెబకాడ యిరగబడి పోతుండారంటే, కోటయకొండ కోటేస్పెర్ల మాత్తెం అనుకోల్చిందే.

'కోటయకొండకు నూ రావంట్రా కోటయ్యా?' అ నడిగాడు ఓ పెద్ద సౌదరయ్య, పెబ కాడికొచ్చి సూత్తుండ కోటయ్యను.

'రానంటండి మరీ!' అన్నాడు కోటయ్య యికిలిత్తా.

'పెబ కో కోపు గాత్తావా?'

'కోటయ్య కోపు కాయంది పెబ కదులుద్దంటండీ!'

ఆ నావిదాన కోటయ్య అన్నాడేగాని, పెల్లాం రాం సుబ్బమ్మతో పేసీగుంటదని తెలవక వోలా.

* * *

'చరేగాని రాం సుబ్బమ్మా! నూ మటుకు రావూ కోటయ కొండకూ? తమాశిగ ఎల్లొద్దాం?' అంది పక్కింటి ఎంకమ్మ రాం సుబ్బమ్మతో.

'నే మటుకంటే, వో రో రెల్తుండారేం?'

'చరేలే, యింక నూ నిదర్లో వుండట్టుంది! సుక్కమ్మక్క ఒత్తుండే! రాగమ్మత్త ఒత్తుండే! రాగా పోగా మీ ఆయనే వూరికి ముంగలగా బయ లెల్తుండే, ఎవురుమటు కెందుకు పయానంగారూ?'

'ఏందీ! యీనకొండకు బయలెల్లాడా ఏం? చరేలె! ఓసోటికి బయలెల్లడు గనకా, పానీ యాడకు ఎల్లడనుకుంటానికీ! మొదులీ కొండయ్య కదలకపోతే కోటీస్పెరసాఁవి ఏవనుకుని బోతాడూ!'

* * *

ఆ ఏటి చివరాత్రి వుసారు ఎవురిమీన గెల్తుండదంటే, పెహారీలో వుండ నాగారుబొమ్మ గుడెనకాతల, వూళ్లో వుండ కాత్తె సుమారైన పిల్లజనాన్ని కలుపు

కొని, కోటయకొండకు పెబ గడ్తంట కోటయ్య కొడుకు యీర్రాగవులు మీనగా ఎల్తుండ దనాల్చిందే.

'సూడ్రా? వుసారంటే యీర్రాగవు ల్దేరా!' అన్నాడో పిల్లాడు.

'దళ్శరబలు ఎగపడర్రాటా మనం పెబను కొండకు నడిపిత్తంపే!' అనింకో పిల్లాడన్నాడు. 'వూల్లో ఆసావుఁల పెబ దీనిముంగల బలాదూరు కాదంట్రా!' అన్నాడింకో పిల్లకాయ. 'మీ అయ్యకు తెలుసంట్రా నూ కొండ కొచ్చేదీ?' అని యీర్రాగవుల్నడిగాడు కాత్తె సుమారైనో పిల్లకాయ.

'మీరు పని దబ్బున కానీంర్డా? ఆల్లచంగతి నేసూత్తాగాని!' అన్నాడు వుసార్లో యీర్రాగవులు.

'పెబకు మీసాయిట్లో వుండ బద్దలన్నీ యిరుసుక తెత్తినిగందా, తెలుత్తే మొగ్గలేయించదంట్రా నిన్ను?' అన్నాడో పిల్లకాయ.

'ఆఁ, యిట్టాటివి లచ్చలు సూశా! మీరు సూత్తుండంర్డా! సౌదరమ్మ గారి పొట్టేళ్ళతో మన పెబ కోపేస్పెరసావిఁని ముంగల సూడకబోతే!'

'దళ్శరబ శరబ' అని అరిశారు పిల్లజనవంతా ఓపాలిగా.

* * *

'ఏందయ్యా పెట్టెలన్నీ గాలిత్తుండావూ!' కోటయ్య నడిగింది పెల్లాం రాంసుబ్బమ్మ.

'చివరాత్రి వత్తంలేదంపే! ఈడేడో చిలుక్కండవా వుండాలే?'

'చిలుక్కండవా చంగ తట్టుంచు! ఇటు సూడూ? పెబకు పగ్గాలు పడ్తావంటగా?'

'ఆఁ, సౌదరమ్మ లడిగారూ! బాగుందే, ఎల్లాల్సొత్తే ఎల్లక్కర్లా?'

'యాడకీ యెల్లేదీ?'

'కొండకు లేవే!'

'కొండకూ? మరింటి కా డోరుంటారూ?'

'ఓరూ? మీరుండారుగా?'

'వూల్లో జనవఁతా కొండకు బోతంపే, యీడెవురుంటారూ? ఎంకమ్మాలతో నేనూ పోతుండా.'

'పొయ్యావులే! తొక్కిళ్లుబడి జనం సత్తంపే, ఈ ఆడముటా యాడకో ఎల్లు ద్దంట్రా!'

'సాల్లే! మా సోయగంగా బయలె ల్తుండావుగాని! పెతి ఏటా ఎల్తుం

డావుగా ? యీపాలి యింటికా డున్రాదా ?'

'నాకు తెలవదూ ! ఎప్పుడన్నా నీకాడ నలుగుణ్ణి పడందే కొండ కెల్లా నంటా ?'

'నూ లచ్చ సెప్పుగానీ, యీపాలి నన్ను బోసి ?'

'రాగవులు యింటికాడు-టాళ్లే.'

'నూ నాకు ఎంటేం వుండక్కర్లా గదవాఁయిత్తూ. !'

'మీ ఆడజనం సేరి ఆడేఁవో అడ్డావనుకుండారు కావాఁల్నా, ఎంటుండీ నే సూత్తాగా మీ యవారాలేండో !'

'సాల్లే మొగోడివి బయ ల్లెల్లావు ! మొదులీ రాగవులేడీ ? పొద్దు పొడిసిం దనగా బూ ది నెల్లాడూ ?'

'ఏడీ సిడిపో తెదవా. ?'

'సాయిట్లో బద్దలన్నీ యిరిగుండై ! పెద్ద బొంగు ఆగుపీటంలా !'

'ఓరి సిత్తకార్తి పచ్చి ! ఏడీ యదవా, నార దీ సెయకా ! యాడన్నా పెబలు కర్తంలేదు గందా !'

'వాడేం మాత్తెంలో వుండాడో !'

* * *

చివర్రాత్రి మాత్తెం దుమ్ము ల్లెగుత్తుండది, కోటయకొండ దారిపొడుగునా, ఓ సిన్న తెర సాపలాంటి సిన్నపొట్టేళ్ళ పెబ, దార్న బోతుండ పెబల్ని జనాన్నీ దూసుకు పోతుండది గులాఁవులు లెగుపుకుంటా. ఎనకా పిల్లజనం వుసారిత్తుంటే పెబకు ముంగల మడిసి గురుతులేకుండా ఒల్లంతా గులాంనిండి, 'శరబ దశ్శరబ' అ నరుత్తా, సేతిలో ఎదురుబెత్తం తిప్పుతా, ఈరుదల్లే ఎల్తుండ దో పిల్ల యిగ్రహం, యీ రాగవులుకు మల్లే

★